


## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు..

సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
సోమవారం 7 ఏప్రిల్ 2025 | పేజీలు : 4

# అంగరంగ వైభవంగా రామచంద్ర స్వామి కళ్యాణం

- భక్తులకు అన్నదాన కార్యక్రమం
- స్వామివారి కల్యాణంలో వందలాది మందికానుకలు సమర్పించుట
- ప్రతిరోజు అన్నదానం:
- ఇటికాల సుజాత వెంకటరెడ్డి



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 06):. మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో శ్రీ శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం సీతారాముల కళ్యాణం ఇటికాల సుజాత వెంకటరెడ్డి, ఇకాల సందీప్ రెడ్డి దంపతులతో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయంలో వందలాది మంది ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకి వేద పండితులు వేదమంత్రాలతో భాజ, భజంత్రీలతో సీతారామచంద్రస్వామి జిలకర బెల్లం పెట్టుకున్నారు. సీతమ్మ మెడలో రాములోడు మంగళసూత్రం ప్రజల సాక్షిగా కట్టారు.

ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి అక్షింతలు వేసి, కానుకలు సమర్పించారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల పద్మచంద్రయ్య, మాజీ చైర్మన్ కాయితి వెంకటరెడ్డి, సింగారం వెంకటయ్య, లిక్కి సుధాకర్ రెడ్డి, కొండ మధుకర్ రెడ్డి, కాకులారం దాసు, కాకులారం జగన్, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లిలో వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం

- దేవాలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య
- దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- స్వామివారికి 1.10 లక్షలు కట్నాలు

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 06):. మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో శ్రీశ్రీ బొగ్గుల గుట్ట లో సీతారామచంద్ర స్వామి కళ్యాణం దేవాలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య, డైరెక్టర్లు పొన్నగంటి మోహన్, ఎమ్మి అయిలయ్య, కాసాని సత్యనారాయణ, సభావత్ శాంతి బిళ్ళ ఆధ్వర్యంలో ఈదులకంటి ఇందు యశ్వంత్, గండికోట పావని అల్వాల్ దంపతుల తో స్వామివారి కల్యాణాన్ని ఆదివారం ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవానికి మాల్, కిషన్ పెల్లి, మంతన్ గౌరెల్లి, తమ్మలోని గూడ, నల్లగొండ జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండి భక్తులు ప్రజలు ఆలయానికి చేరుకొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు, ఓరుగంటి యాదయ్య గౌడ్, ఉడుతల జంగయ్య గౌడ్, బోధన పెల్లి బుచ్చిరెడ్డి, ఈదులకంటి శంకర్ గౌడ్, కానమోని జంగయ్య, కాసాని రవి, గండికోట లక్ష్మీపతి, గంగన మోని మహేష్, వరికుప్పల వెంకటేష్, గండికోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీతమ్మ మెడలో తాళి కట్టిన రామయ్య

**-కనుల పండుగగా స్వామివారి కల్యాణోత్సవం**
**-స్వామివారికి పట్టు వస్త్రాలతో అలంకరించిన కోలన్ దంపతులు**



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 06):. మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామంలో శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కోలన్ పుష్పలత బుచ్చిరెడ్డి, మంజుల రామ్ రెడ్డి, ప్రసన్న శ్రీనివాస్ రెడ్డి, విమల మేఘనాథ్ రెడ్డి, రమాదేవి మల్లారెడ్డి, దంపతులు వీరి కుటుంబ సభ్యులు శ్రీరామనవమి నీ పురస్కరించుకొని సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో కుంచారపు సుమిత్ర నరసింహారెడ్డి, మనిషా సందీప్ రెడ్డి దంపతులు స్వామివారి కల్యాణములో తిలకించారు. వేదమంత్రాలతో, భాజా, బజంత్రీలతో సీతమ్మ మెడలో తాళి కట్టిన రామయ్య, వందలాదిమంది ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య పాలొ న్నారు. ఈ కార్యక్రమంలో మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, తాండ్ర శ్రీశైలం, తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, గుర్రం శేఖర్ రెడ్డి, గుర్రం మహేందర్, వల్లముల బుచ్చిరెడ్డి, ఎలిమినేటి తిరుమలరెడ్డి, గుర్రం జగదీశ్వర్ రెడ్డి, కావలి పాండు, మేకల మధుసూదన్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, యాస ముత్యాల రెడ్డి, బదే కుమార్, తాండ్ర చిన్న, ఎడెల్లి యాదయ్య, మర్రిపల్లి సోమశేఖర్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

తుర్కయంజాల్-సూర్య టుడే:
తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలో ని పలు వార్డు లో శ్రీరామనవమి వేడు కలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండు తులు దేవాలయాల్లో రాములోరి కల్యాణాన్ని జరిపించారు. సూరజ్ నగర్ కాలని, జానచైతన్య కాలనీ లో నిర్వహించిన సీతారాముల కళ్యాణం మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పాల్గొని దర్శించుకున్నారు. ఆ రాముల వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో సుదర్శన్ రెడ్డి, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

# రాములవారి కల్యాణ మహోత్సవంలో డా. దూదిపాల వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 06
కొండమల్లేపల్లి మడలం పెండ్లిపాలకు గ్రామంలో ఉన్న శ్రీ సీతారాముల దేవస్థానంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, భక్తుల హర్షధ్వానాలతో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పావన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పిసిసి సభ్యులు, పీఏసీఎస్ ఛైర్మెన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం సుద్ద గంధపు వాసనలతో, మంగళవాయిద్యాల శబ్దంతో మార్మోగింది. డా. వేణుధర్ రెడ్డి గారు సీతారాముల కల్యాణాన్ని తిలకించి, భక్తులతో కలిసి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు తీసుకుని, గ్రామ శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీను, బోయిని శేఖర్, పాక అనిల్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కమిటీ సభ్యుల నిష్ట, గ్రామస్థుల సంఘీభావంతో ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటింది.

# శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 6
శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే గారిని ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు కలిసి శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడు. ఆ సీతారాముల అనుగ్రహం, చల్లని దీవెనలు దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ..శ్రీ రామనవమి పర్వదినం శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ %ర% ఆలయ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాశర్ల వేంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ కార్యదర్శి సుభాష్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల సేవలో ఐతగోని యాదగిరి గౌడ్..

మర్రిగూడ(సాయి సూర్య):ఆత్మ సంతృప్తి, జీవిత ఆనందం కేవలం భగవంతుని ఆరాధనతోనే కలుగుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు..తాను పుట్టిన ధర్మ సంక్షేమం కోసం మనుషులు ఎంతో కొంత భగవంతుడి సేవ కోసం ఉపయోగించాలి.. అలాంటి సేవా కార్యక్రమాన్నే ఇందుర్తి గ్రామానికి చెందిన ఐతగోని యాదగిరి చేశారు.. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలను ఆలయానికి వితరణ చెయ్యడమే కాకుండా, ఆంజనేయ స్వామి ఆలయ పైకప్పును నిర్మించారు. భగవంతుడిపై యాదగిరి గౌడ్ కి ఉన్న భక్తి, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవా దృక్పదాన్ని ప్రజలు కొనియాడారు.. తాను పుట్టిన గ్రామపరిధి ప్రజలకు తన వంతు ఏదో ఒక రకమైన సేవా కార్యక్రమాలు యాదగిరి గౌడ్ చేస్తున్నాడు. ఆయన చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, నాయకులు ఆయనను దైవ సన్నిధిలో సన్మానించారు.. అనంతరం కుంభం మదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగబండి నర్సింహా, ఐతగోని రఘు, తాజా మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితనాగేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్, గణేష్ గౌడ్, వనం యాదయ్య, పులి నర్సింహ, సీపీఎం నాయకులు ఎర్పుల యాదయ్య, దొడ్డి శ్రీను, శివ గౌడ్, యాసినా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో పెద్ద ఎత్తున నిరసనలు..

: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య నిర్ణయాలపై ఆ దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల కోత, ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ప్రభావం, మానవ హక్కులు, ఇతర అంశాలపై ట్రంప్‌తోపాటు బిలియనీర్ మస్క్ చర్యలపై అమెరికన్‌లు మండిపడుతున్నారు. ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ శనివారం వేల మంది నిరసనకారులు నార్త్ కరోలినాలోని షాలెట్, మస్సాచుసెట్స్‌లోని బోస్టన్, వాషింగ్టన్ డీసీ సహా పలుచోట్ల భారీ నిరసనలు చేపట్టారు.
హ్యాండ్స్ ఆఫ్' పేరిట నిర్వహించిన ఈ నిరసనల్లో 150కి పైగా గ్రూపులుగా 1200 మంది పాల్గొన్నారు. ఆందోళనకారుల్లో పౌరహక్కుల సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ట్రాన్స్‌జెండర్లు, న్యాయవాదులు, దివ్యాంగులు, నిపుణులు ఉన్నారు. ట్రంప్ ప్రభుత్వం నిర్ణయాలు సరిగాలేవని, ప్రజల అవసరాలతో పనిలేకుండా వ్యవహరిస్తోందని నిరసనకారులు మండిపడ్డారు. ట్రంప్ ప్రభుత్వం సరైన దిశలో నడవట్లేదని, భారీగా ఉద్యోగాల కోత వల్ల అమెరికాలో సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. విద్య, సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్, మెడికేర్, మాజీ సైనికుల హక్కులు, %బా+దీూు% సమాజం ఇలా ప్రతి ఒక్కటి సవ్యంగా లేవని మండిపడ్డారు.
ఈ నిరసనలపై శ్వేతసౌధం స్పందించింది. సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్‌లను ట్రంప్ ఎల్లప్పుడూ రక్షిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది.

మరోవైపు ట్రంప్ పరస్పర టారిఫ్‌ల నిర్ణయం వేళ ప్రపంచ కుబేరుడు, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్ కీలక విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో అమెరికా, ఐరోపా చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యాన్ని సృష్టించగలవని పేర్కొన్నారు. ఎలాంటి పరస్పర పన్నులు లేని జీరో టారిఫ్ జోన్‌కు చేరుకోగలవని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇటలీ లీగ్ పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ఓ వీడియోలింక్ ద్వారా మాట్లాడిన మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.
మరోవైపు అమెరికాలో ఉద్యోగాల కుదింపు కొనసాగుతోంది. తాజాగా ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్‌కు (ఐఆర్‌ఎస్) చెందిన 20,000 మంది ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇది దాదాపుగా 25 శాతంతో సమానం. శుక్రవారం నుంచే పౌర హక్కుల కార్యాలయం నుంచి ఈ తొలగింపును అధికారులు ప్రారంభించారు. ఆ కార్యాలయాన్ని మూసివేసి అక్కడి ఉద్యోగులను చీఫ్ కౌన్సెల్ కార్యాలయానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. గత ఫిబ్రవరిలో కూడా 7,000 మంది తాత్కాలిక ఉద్యోగులను ఈ విభాగం నుంచి తొలగించారు.




## పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు.. మాజీ ఎంపీపై FIR నమోదు



పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై క్రిస్టియన్ సంఘాలు అనుమానం వ్యక్తం చేశాయి. ప్రవీణ్‌ది హత్య అని ప్రభుత్వం, పోలీసులు నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు స్పందించి సమగ్ర విచారణ జరపాలని పోలీసులను ఆదేశించారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఇదే సమయంలో మాజీ ఎంపీ హర్ష కుమార్ పాస్టర్ మృతిపై సంచలన ఆరోపణలు చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలను ఎక్కడో హత్య చేసి.. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని ఆరోపించారు. పోలీసులు ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిపై తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలతో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకాకుండా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశారు. దీంతో పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో తప్పుడు ఆరోపణలు చేశారంటూ హర్షకుమార్‌పై బీఎన్‌ఎస్ సెక్షన్ 196, 197 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.

## మూల విత్తనాలను పరిశీలించిన రైతు కమిషన్



హైదరాబాద్, ఏప్రిల్ 6 రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అల్మాస్‌పల్లిలో గ్రీన్ రివల్యూషన్, భారత్ బీజ్‌స్వరాజ్ మంచ్ ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు నిర్వహించిన తెలంగాణ తొలి విత్తన పండుగ ఆదివారం ముగిసింది. ము గింపు కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి హాజరయ్యారు.వివిధ రాష్ట్రాలకు చెందిన రైతులు తయారు చేసిన విత్తనాలను స్టాల్స్‌లో ప్రదర్శించారు. 30కిపైగా స్టాళ్లను ఏర్పాటు చేసిన రైతులు.. విత్తన తయారీలో తమ అనుభవాలను రైతు కమిషన్‌కు వివరించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ.. విత్తనం రైతు ప్రాథమిక హక్కు అని, కానీ, మూడు దశాబ్దాలుగా అది మల్టీనేషనల్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిందని అన్నారు. ఫలితంగానే రైతు ఆత్మహత్యలు మొదలయ్యాయని పేర్కొన్నారు.

## సచివాలయంలో అగ్ని ప్రమాదం ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు



సచివాలయంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,
ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, జీఏడీ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా సీఎంకు వివరించారు. పవర్ బ్యాక్‌అప్ కోసం బ్యాటరీలు భద్రపరిచే రూంలో మంటలు చెలరేగినట్లుగా అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టంపై చంద్రబాబు ఆరా తీశారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.
కాగా సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందిని రంగంలోకి దించారు. ఫైర్ సిబ్బంది ఆ మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, నారాయణ పేషీలకు సంబంధించిన కార్యాలయాలు ఉన్నాయి.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు..

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో ఎస్ఎల్‌బీసీటన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతు న్నాయని టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. ఆదివారం ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సహాయక బృందాల ఉన్నతాధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బంది తో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బృందాలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాలతో జరుపుకోవాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు . ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతి రోజూ 20 మీటర్ల మేర చేపడుతూ, స్టీలు భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో జీఎస్ఐ, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేస్తున్నారని వివరించారు. దక్షిణ మధ్య రైల్వే సహాయక సిబ్బంది నిరంతరం స్టీల్‌ను కత్తిరించే పనులు చేపడుతూ మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.




## నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లకు డిమాండ్



హైదరాబాద్, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా సాగునీటి పారుదల శాఖ అధికారులకు కాసులు కురిపిస్తున్నది. అక్రమార్జనకు కొత్త మార్గాన్ని ఇది తెరలేపింది. చెరువులు, నాలాల సంరక్షణ సంగతేమో గానీ ఇరిగేషన్ శాఖ అధికారుల తీరుతో వాటి సమీపంలో ఇండ్లు కట్టుకున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతున్నది. ఎన్వోసీ పేరిట అధికారులు కొత్త దందాలకు తెరతీసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. 1998 నుంచి 2011 వరకు భవన నిర్మాణ అనుమతుల నిబంధనల కోసం ఇచ్చిన 19 జీవోలను మేళవించి 2012 ఏప్రిల్ 7న జీవో నంబర్ 168ని అప్పటి సర్కారు జారీచేసింది. దాని ప్రకారం రిక్రియేషన్, గ్రీన్, బఫర్‌జోన్ల పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదు. 10 మీటర్ల విస్తీర్ణం వరకు ఉన్న కాల్వలు, వాగులు, నాలాలకు చుట్టూ రెండు మీటర్ల వరకు, అంతకంటే ఎకువ విస్తీర్ణంలోని కాల్వలు, వాగులు, నాలాలకు తొమ్మిది మీటర్ల వరకు, పది హెక్టార్ల కంటే తకువ విస్తీర్ణంలో ఉన్ననగర పంచాయతీల్లో పారే నదులకు సంబంధిత శాఖలు నిర్ధారించిన హద్దుల నుంచి 50 మీటర్ల వరకు నిర్మాణ అనుమతులపై ఆంక్షలు ఉన్నాయి.

## యాదగిరిగుట్టలో కనువిందుగా సీతారాముల కల్యాణం



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 6: యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ శ్రీపర్వతవర్ధనీ సమేతరామలింగేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణోత్సవం కనువిందుగా సాగింది. ఆదివారం ఉదయం ప్రాతఃకాలం, మధ్యాహ్న పూజల అనంతరం సీతారామచంద్రస్వామివారిని దివ్య మనోహరంగా అలంకరించి శివాలయ తిరువీధుల్లో ఊరేగించారు. అనంతరం కల్యాణ మండపంలో వేంచేపు చేసి కల్యాణ క్రతువును ప్రారంభించారు. మొదటగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం... మొదటగా విఘ్నేశ్వర సంకల్పం, పూజలు జరిపారు. వేదమంత్ర పూతమైన జలాలతో ఆలయ ప్రాంగణంలో సంప్రోక్షణ గావించారు. స్వామి, అమ్మవార్లకు రక్షాసూత్రధారణ చేసిన శివాలయ ప్రధానార్చకులు వేద ప్రాశస్త్యమైన మంత్రోచ్ఛరణలతో స్వామివారికి యజ్ఞోపవిత్రధారణ తంతు నిర్వహించారు. సీతారామచంద్రుడి పాదప్రక్షాళన చేసిన అనంతరం కన్యాదాన తంతును నిర్వహించారు. వధూవరులు శ్రీరామచంద్రస్వామి, సీతాదేవి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ఆలంకరించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామచంద్రమూర్తి లోక కల్యాణార్థం జనక మహారాజు తనయ సీతాదేవి అమ్మవారి మెడలో మధ్యాహ్నం ఒంటి గంటకు అభిజిత్ లగ్న సుముహూర్త శుభఘడియలలో మాంగళ్యధారణ చేశారు. కల్యాణ దంపతులపై ముత్యాల తలంబ్రాలను పోశారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణవైభవాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లనథఘళ లక్ష్మీనరసింహచార్యులు భక్తులకు వివరించారు. అనంతరం చతుర్వేద పారాయణం, ఆశీర్వచనం చేసి స్వామివారి నివేదన, తీర్థప్రసాద వితరణ గావించారు. స్వామివారి కల్యాణతంతుకు చూసి భక్తులు ఆనంద పరవశం పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు దంపతులు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బాల భాస్కర్ శర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరీభట్ల నర్సింహ్మరాములు శర్మ, ప్రధాన పురోహితులు గౌరిభట్ల సత్యనారాయణశర్మ, పురోహితులు నాగరాజు శర్మ, శ్రీధర్ శర్మ, శ్రీనివాస శర్మ ఆలయ అర్చకులు, ఏఈవోలు, పర్యవేక్షకులు, అధికారులు పాల్గొన్నారు.